# Andhra Jyothi

## పోలీసు నియామకాల్లో వయో పరిమితి పెంపు

- రెండేళ్ల సడలింపునకు సీఎం ఓకే: చినరాజప్ప

అమరావతి, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): పోలీసు నియామకాల్లో వయో పరిమితిని రెండేళ్ల సడలించేందుకు సీఎం చంద్రబాబు సుముఖత వ్యక్తంచేశారని హోం శాఖ మంత్రి నిమ్మకాయల చిన్నరాజప్ప ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వయోపరిమితి పెంచాలన్న నిరుద్యోగుల డిమాండ్‌కు సీఎం సానుకూలంగా స్పందించారన్నారు. నిరుద్యోగులందరికీ ప్రయోజనం చేకూరాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.